# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 5, డిసెంబర్ 2023 | 16 పేజీలు






## పెన్షన్ డబ్బులు మాయం

- కాజేసిన పంచాయతీ కార్యదర్శి, పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి
- డబ్బులు చెల్లించాలంటూ వృద్ధుల నిరసన

**రాజాపేట ప్రభాతవార్త :** రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన పదిమందికి పైగా వృద్ధాప్య పెన్షన్ దారుల డబ్బులను గ్రామపచాయతీ కార్యదర్శి, అదే గ్రామానికి చెందిన పోస్ట్ ఆఫీస్ ఉద్యోగిలు కలిసి కాజేశారు. సోమవారం బాధితులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పడికాపులు కాస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు.

2లో

- పూర్వవైభవం సాధించిన కాంగ్రెస్
- నాడు కమ్యూనిస్టులు...నేడు కాంగ్రెస్
- గులాబీ తోటలో వికసించిన హస్తం
- వామపక్ష రాజకీయాలకు బీటలు
- గులాబీలపై వ్యతిరేకత, అసంతృప్తులను దూరం పెట్టిన ఓటర్లు

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెట్టని గోడగా కాంగ్రెస్ పార్టీ

## పోరాటాల పురిటిగడ్డ...

# కాంగ్రెస్ కంచుకోట







**నల్లగొండ ప్రభాతవార్త :** ఉమ్మడి నల్లగొండ జిల్లా పోరాటాల పురిటిగడ్డ. నాడు కమ్యూనిస్టుల కంచుకోట...నేడు కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెట్టని గోడగా తీర్పు ఇచ్చిన ఓటర్లు గులాబీలపై వ్యతిరేకత, అసంతృప్తులను దూరం పెట్టిన ఓటర్లు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వామపక్ష రాజకీయాలకు బీటలు ఏర్పడ్డాయి. సిపిఐ పార్టీ రంగంలో లేకుండా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చింది. ఒంటరిగా బరిలో దిగిన సిపిఎం పార్టీకి చుక్కెదురైంది. రాష్ట్ర వ్యాప్తంగా మారిన రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజకీయ మార్పులు చోటు చేసుకున్నాయి.

2 లో..

## ఐదు స్థానాల్లో భారీ మెజార్టీ సాధించిన అభ్యర్థులు

- రికార్డు సాధించిన వేముల వీరేశం
- డిపాజిట్లు కోల్పోయిన సీపీఎం
- ఒక స్థానంలో డిపాజిట్ దక్కించుకున్న



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో 11 స్థానాల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించి కాంగ్రెస్‌కు కంచుకోట అని నిరూపించుకుంది. గెలుపొందిన పలువురు కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీని నమోదు చేసుకున్నారు. ఐదుగురు అభ్యర్థులు 50 వేలకు పైగా మెజార్టీని సాధించి ఔరా అనిపించారు. నకిరేకల్ నుండి గెలుపొందిన వేముల వీరేశం 68,839 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యపై విజయం సాధించి రికార్డు సృష్టించారు. భారత రాజ్యాంగం 1950, జనవరి 26 నుండి అమలులోకి వచ్చింది. ఆ తరువాత మొదటిసారిగా 1952లో సాధారణ ఎన్నికలు నిర్వహించారు. నాటి నుండి నేటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏ పార్టీ అభ్యర్థి కూడా ఇంత మెజార్టీ సాధించలేదు. ఆ ఘనత వేముల వీరేశానికే దక్కింది. భారీ మెజార్టీని నమోదు చేసుకుని రికార్డు సృష్టించారు.

2వ పేజీలో...

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం




- ప్రతిపక్షంలో ఉండి ప్రజలకు సేవ చేస్తా, ఓటమి బాధ పెట్టింది
- భావోద్వేగానికి గురైన మాజీ ఎమ్మెల్యే
- కన్నీరు పెట్టిన కార్యకర్తలు, బోరును విలపించిన అభిమానులు

2 లో..

# పోరాటాల పురిటిగడ్డ... కాంగ్రెస్ కంచుకోట

మొదటి పేజీ తరువాయి

ప్రజల విలక్షణమైన తీర్పుతో పూర్వ వైభవం సాధించిన కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలలో కాంగ్రెస్ 11 స్థానాలను కైవసం చేసుకుంది. ఒకే ఒక్క స్థానానికి బిఆర్ఎస్ పార్టీ పరిమితమైంది. స్వాతంత్ర్యం ముందు, తరువాత 1952లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాటి నుండి నేటి వరకు ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, 1999, 2004, 2009, 2014, 2023 శాసన సభ ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి త్యాగం చేశారు. నూతనంగా ఏర్పాటు అయ్యే ప్రభుత్వంలో నూతన మంత్రిగా కీలక పదవి చేపట్టే అవకాశం ఉంది.

### తొలిసారిగా శాసనసభలో అడుగుపెడుతున్న ఎమ్మెల్యేలు:

తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేలుగా మిర్యాలగూడ నుండి బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ నుండి కుందూర్ జైవీర్‌రెడ్డి, భువనగిరి నుండి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఆలేరు నుండి బీర్ల ఐలయ్య, తుంగతుర్తి నుండి మందుల సామేలు గెలుపొందారు. వీరు శాసన సభలో తొలిసారి అడుగు పెట్టనున్నారు. నకిరేకల్ నియోజకవర్గం నుండి వేముల వీరేశం రెండో సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి, 2018 కాంగ్రెస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యపై ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన చిరుమర్తి లింగయ్య టిఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో అసంతృప్తిగా ఉన్న వేముల వీరేశం 2023లో కాంగ్రెస్ పార్టీలో చేరి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. దేవరకొండ నియోజకవర్గం నుండి నేనావత్ బాలునాయక్ కాంగ్రెస్ పార్టీ నుండి రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మునుగోడు నియోజకవర్గం నుండి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 2009లో ఎంపిగా, ఎమ్మెల్సీగా, 2018లో ఎమ్మెల్యేగా గెలిచి కెసిఆర్ ప్రభుత్వం నిధులు కెటాయించక పోవడంతో సంవత్సరం ముందే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. అనంతరం బిజెపి పార్టీలో చేరి మళ్లీ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీచేసి బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతిలో ఓటమి పాలైయ్యారు. అనంతరం 2023 జరిగిన ఎన్నికల్లో 40,450ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సూర్యాపేట నియోజకవర్గం నుండి మాజీ మంత్రి, బిఆర్ఎస్ అభ్యర్థి జగదీష్‌రెడ్డి 2014, 2018, 2023లలో వరుసగా మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. హుజూర్‌నగర్ నుండి మాజీ పిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌లో కీలకమైన నాయకుడు. గతంలో మంత్రిగా కొనసాగారు. ప్రస్తుతం పార్లమెంట్ సభ్యులుగా ఉంటూ 2023లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. కోదాడ నుండి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి ఉత్తమ్ పద్మావతి 2014 ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018లో ఓటమి పాలైయ్యారు. 2023లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా రెండోసారి విజయం సాధించారు.

### బిఆర్ఎస్‌కు మునుగోడు ఉప ఎన్నికతతోనే వ్యతిరేకత మొదలు:

తెలంగాణలో కోమటిరెడ్డి బ్రదర్స్ రూటే సపరేట్. కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో వరుసగా రెండు పర్యాయాలు ప్రభుత్వ పరిపాలనలో తీవ్ర వ్యతిరేకత నెలకొన్న సందర్భంలో కోమటిరెడ్డి బ్రదర్స్ బిఆర్ఎస్ ప్రభుత్వంపై మునుగోడులో జరిగిన ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకత ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పూర్తిగా సఫలమైయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి ఊహించనిది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మొట్టమొదటిసారి కెసిఆర్ ప్రభుత్వాని గద్దె దించడమే లక్ష్యంగా ఇక్కడ నుండే సురువు చేశారు. రాజగోపాల్‌రెడ్డి 2018లో ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ ప్రతి పక్షంలో ఉన్న పార్టీలకు నిధులు కెటాయించక పోవడంతో అసంతృప్తికి గురైన రాజగోపాల్‌రెడ్డి సంవత్సరం ముందే రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక వచ్చింది. ఉప ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రజలతో మమేకమై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశారు.

# ఐదు స్థానాల్లో భారీ మెజార్టీ సాధించిన అభ్యర్థులు

మొదటి పేజీ తరువాయి

కోదాడ నుండి గెలుపొందిన నలమాద పద్మావతిరెడ్డి 58,172 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌పై గెలుపొందింది. నల్లగొండలో కాంగ్రెస్ నుండి గెలుపొందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి 54,332 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిపై విజయం సాధించారు. నాగార్జునసాగర్‌లో కా ంగ్రెస్ నుండి గెలుపొందిన కుందూరు జయవీర్‌రెడ్డి 55,849 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌పై విజయం సాధించారు. తుంగతుర్తిలో కాంగ్రెస్ నుండి గెలుపొందిన మందుల సామేలు 51,094 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌పై గెలుపొందారు. ఇదిలా ఉండగా మరో నలుగురు అభ్యర్థులు 40 వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. ఇద్దరు 20 వేలకు పైగా మెజార్టీ సాధించారు. ఆలేరులో బీర్ల అయిలయ్య 49,636, హుజూర్‌నగర్‌లో నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 44,888, మిర్యాలగూడలో బత్తుల లక్ష్మారెడ్డి 48,782, మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 40,590 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సంగతి తెలిసిందే. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీని నమోదు చేసుకున్నారు. అత్యల్పంగా సూర్యాపేటలో బిఆర్ఎస్ నుండి గెలుపొందిన గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి 4606 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1967 తరువాత జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గం నుండి హ్యాట్రిక్ సాధించిన మొదటి వ్యక్తిగా జగదీశ్వర్‌రెడ్డి రికార్డు సృష్టించారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో జగదీశ్వర్‌రెడ్డి బిఆర్ఎస్ నుండి గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. ఉమ్మడి జిల్లాలో సీపీఎం ఏడు స్థానాల్లో పోటీ చేసింది. ఏ ఒక్క స్థానంలో కూడా పోటీ చేసిన అభ్యర్థులు డిపాజిట్ దక్కించుకోలేకపోయారు. ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోటగా పేరొ ందిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడం చర్చనీయాంశమైంది. కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిజెపి మద్దతుతో కోదాడలో జనసేన పోటీ చేసింది. మిగిలిన 11 స్థానాల్లో బిజెపి అభ్యర్థులు పోటీ చేయగా ఒక్క సూర్యాపేటలో మాత్రమే బిజెపి అభ్యర్థికి డిపాజిట్ దక్కింది. సంకినేని వెంకటేశ్వరరావు సూర్యాపేట నుండి పోటీ చేసి డిపాజిట్ దక్కించుకున్నారు. పలు పార్టీల నుండి, ఇండిపెండెంట్‌లుగా పోటీ చేసిన అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. ప్రతి నియోజకవర్గంలో 15 నుండి 40 మంది వరకు అభ్యర్థులు పోటీ చేసిన సంగతి తెలిసిందే. విస్తృత ప్రచారం నిర్వహించినప్పటికీ పలువురు అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడం రాజకీయ విశ్లేషకుల్లో చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా ప్రజలు ఇచ్చిన తీర్పు తమపై మరింత భాద్యత పెంచిందని, ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ నుండి గెలుపొందిన అభ్యర్థులు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసి కాంగ్రెస్ పాలన అంటే ఏమిటో ప్రజలకు తెలియజేస్తామంటున్నారు. చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకుల హామీలను ప్రజలు నమ్మలేదని కాంగ్రెస్‌పై విశ్వాసాన్ని ఉంచి గెలిపించారన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతామంటున్నారు.

# ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం









**భువనగిరి ప్రభాతవార్త:** పైళ్ల శేఖర్ రెడ్డి ఓటమిని భరించలేని కార్యకర్తలు, నాయకులు కన్నీరు మున్నీరుగా విలపించారు. శేఖర్ రెడ్డి కనపడగానే ఆయన మీద పడి బోరును వినిపించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు అందరి కళ్ళలో నీళ్లు తిరిగాయి. కార్యకర్తల బాధను కన్నీళ్లను చూసి తట్టుకోలేక శేఖర్ రెడ్డి కన్నీరు కార్చారు. మహిళా కార్యకర్తలు దుఃఖానికి అవధులు లేవు. ఎలా ఓడిపోయాం సార్ ఇంత ప్రజా సేవ చేసిన ఓటమి చెందడం బాధాకరమని బోరును విలపించారు. కార్యకర్తల దుఃఖాన్ని బాధను చూసి మాజీ ఎమ్మెల్యే తీవ్ర భావుద్వేగానికి గురవుతూ కార్యకర్తలను సముదాయించారు. ఈ సంఘటన సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. విలేకరుల సమావేశంలో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. జరిగిన ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నానని, ప్రతిపక్షంలో ఉండి మరింత ప్రజలకు సేవలు అందజేస్తామని మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి తీవ్ర ఆవేదన చెందుతూ బావుద్యోగంతో అన్నారు. ఓటమి తనని ఎంతో బాధ గురి చేసిందని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్నో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసిన ప్రజలు ఓడించడం దుఃఖానికి గురిచేసిందని బాధపడుతూ అన్నారు. తనను నాన్ లోకల్‌గా కాంగ్రెస్ వారు ప్రచారం బాధకు గురిచేసిందని అన్నారు. ప్రజలు రెండుసార్లు తనకు అవకాశం ఇచ్చారని, వారి నమ్మకాన్ని పంపిచేయకుండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చినందున ప్రజా సమస్యల పరిష్కరించి నమ్మకం ఉమ్మి చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తాజా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి సలహా ఇచ్చారు.

# పెన్షన్ డబ్బులు మాయం

మొదటి పేజీ తరువాయి




పెన్షన్ డబ్బులు రాలేందటూ, సెలవుల్లో ఉన్నామంటూ సదరు ఇద్దరు వ్యక్తులు పెన్షన్ దారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయంపై పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి తరుణ్‌ను వివరణ కోరగా త్వరలో డబ్బులు చెల్లిస్తామని తెలిపారు. కాగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి ఇద్దరు కలిసి మృతి చెందిన వారి డబ్బులను కూడా డ్రా చేసి ఉన్నతాధికారులను, ప్రభుత్వాన్ని మోసం చేసనిట్లు గ్రామస్తులు చెప్పారు. చర్యలు తీసుకోవాలని, పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరుగుదిండ్ల యాదమ్మ, పోతర్ల రాములమ్మ, మొర్రి పుల్లమ్మ, రాజమ్మ, డేంకేనా ఆగమ్మ, కల్లూరి భాగ్య, నీల లచ్చమ్మ, రాపోలు సుగుణమ్మ, అరె నారాయణ, సూదం పోచ్చయ్య, పీడిశెట్టి లక్ష్మయ్య, కొండూరు సతమ్మ, మ్యాకల రాములమ్మ, మ్యాక నర్సింహారెడ్డి, పోతర్ల నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేద్దాం






**-మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి**

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేసి మిర్యాలగూడ మండలాభివృద్ధికి కృషి చేద్దామని ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తన అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అమె మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం వివిధశాఖల అధికారులు తమ శాఖ పరమైన నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. అనంతరం మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని, అధికారులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి అమరావతి సైదులు, అలగడప పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, ఎఇలు అదినారాయణ, మౌనిక, విజయలక్ష్మి, ఉమ, మండల వెంటర్నరీ అధికారులు నాయిని దుర్గారమాదేవి, అనుదీప్, ఎంపిటిసిలు వెలిశెట్టి వీరవేణిరామకృష్ణ, సుజాత, వెంకటేశ్వర్లు, సర్పంచులు నూకపంగ విక్టోరియాశ్రీనివాస్, సౌజన్య, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, వలసాని పద్మఅర్జున్‌యాదవ్, పాతకోటి లక్ష్మమ్మ, అల్జెండర్, ఎపిఓ కళావతి, ఎపిఎం శేషన్న తదితరులు పాల్గొన్నారు.

# మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

చిట్యాల, డిసెంబర్ 4, ప్రభాతవార్త:



సాధారణ ఎన్నికల్లో మున్సిపాలిటీలోని 10వ వార్డు 100 బూత్‌లో భారీ మెజార్టీ వచ్చినందుకు నకిరేకల్ శాసన సభ్యునిగా వేముల వీరేశం గెలిచిన సందర్భంగా మున్సిపాలిటీ ముత్యాలమ్మగూడెంలోని ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు చేసి, 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు ఒప్పజెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు పోకల దేవదాసు, పార్టీపట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, కౌన్సిలర్లు రేముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, నాయకులు ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, ఏళ్ళ మల్లేష్, కొసనం అశోక్, బొబ్బిలి రాంరెడ్డి, దాసరి వెంకన్న, గుంటోజు శ్రీనివాస్‌చారి, గుంట శ్రీను, తాడూరు చంద్రం, జిట్ట రవి, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతాభివందనాలు

త్రిపురారం,4డిసెంబర్,ప్రభాతవార్త:

నాగార్జున సాగర్ శాసన సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి విజయానికి కృషి చేసిన పార్టీ శ్రేణులందరికీ మండల కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్‌నాయక్, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 48 పోలింగ్ కేంద్రాలలో పార్టీ అభ్యర్థి విజయం కొరకు పార్టీ పనిచేసిన కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ సమిష్టిగా సమన్వయంతో పనిచేసి 8వేలకు పైగా మెజార్టీని సాధించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నాగార్జున సాగర్ నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన కుందూరు జయవీర్‌రెడ్డి నాయకత్వంలో పార్టీని పటిష్టపరచడంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములం అవుదామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, ఎంపిటిసి అంబటి రాము, అనుముల వెంకట్‌రెడ్డి, కసిరెడ్డి నరేష్, ఆలంపల్లి జానయ్య, అనంతరెడ్డి, నర్సిరెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పిబి రవి, సోమయ్య, అమరేందర్‌రెడ్డి, బాలకృష్ణ, రవినాయక్, తదితరులు ఉన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, డిసెంబర్ 04, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోని నాలుగో వార్డుకు చెందిన చిరగోని బక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం మృతురాలి కుటుంబసభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్ హాజరై బక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మపాపయ్య, కార్యదర్శి చిరగోని శ్రీశైలం, నాయకులు అంతటి రాజు, కాటం సత్తయ్య, పబ్బు గిరిప్రసాద్, మేడబోయిన సత్తయ్య, ఆకుల నగేష్, అరూరి నర్సింహ, చిరగోని గణేష్, దొండ యాదయ్య, చిరగోని నర్సింహ, కూరాకుల సురేష్, గోలి నరేష్, శివ, వివేక్, బైకానిస్వామి, తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు.... ఓ వ్యక్తి సజీవ దహనం

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 04, ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారు జామున ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు మంటల్లో దగ్ధమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రచారం హైద్రాబాద్ నుంచి చీరాలకు వెళుతున్న బస్సు నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ రోడ్డు వద్ద అగ్ని ప్రమాదానికి గురయ్యింది. తెల్లవారుజామున 2 గంటల సమయంలో అగ్ని రాజుకుంది. బస్సులోని ప్రయాణికులు అందరూ గాడ నిద్రమత్తులో ఉన్నారు. ఈ బస్సుతో మొత్తం 39 మంది ప్రయాణిస్తున్నారు. గాఢ నిద్రలో ఉన్న వ్యక్తి బస్సు దిగలేక సజీవ దహనమయ్యారు. చనిపోయిన వ్యక్తికి సంబంధించి శరీర భాగాలను గుర్తించారు. మిగతా ప్రయాణికులకు చిన్న గాయాలే అయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రయాణికుల లగేజ్, బంగారం, ఒకరి అమెరికా వీసా కాలిపోయ్యాయి. ఈ బస్సు శ్రీక్రిష్ణా ట్రావెల్స్‌కి చెందినదిగా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే కొంతమంది నిద్రలేచి మిగతా వారిని అలర్ట్ చేశారు. లేకుంటే మరోపాలెం సంఘటనగా మిగిలిపోయేదని స్థానికులు అంటున్నారు. ప్రయాణికుల సమాచారం మేరకు అగ్ని మాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

# కాంగ్రెస్ నాయకుల క్షీరాభిషేకం

నడిగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

హుజూర్‌నగర్, కోదాడ కాంగ్రెస్ అభ్యర్థులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతిరెడ్డిలు భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల నడిగూడెంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. సోనియా గాంధీ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతిరెడ్డి ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, గుండు శ్రీనివాస్, కార్యదర్శి ఏపూరి సుధీర్ మాట్లాడుతూ ప్రజలు కెసిఆర్ నియంత పాలనకు చరమగీతం పాడారన్నారు. కాంగ్రెస్‌ను ఆదరించారన్నారు. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీపై మరింత భాధ్యత పెంచిందని, ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజలకు పరిపాలన అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలు ఉంటాయన్నారు. ఇది ప్రజా విజయమన్నారు. ఈ విజయాన్ని సోనియా గాంధీకి అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, నాయకులు పందిరి వెంకటరెడ్డి, బోళ్ల నర్సిరెడ్డి, యలకా వెంకటరెడ్డి, రామిరెడ్డి, పల్లపు శ్రీను, మహేందర్, నర్సయ్య, నాగరాజు, విజయ్, రియాజ్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పురుగు మందుల వాడకంపై రైతులకు అవగాహన

మాడ్గులపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:



పురుగు మందుల వాడకంపై రైతులు పూర్తి అవగాహన కల్గి ఉండాలని కోర్టేవ కంపెనీ మార్కెటింగ్ ఇగనేషన్ ఎగ్జిక్యూటివ్ యం.కరున్‌కుమార్ అన్నారు. సోమవారం మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం గ్రామంలో కోర్టేవ అగ్రిసైన్స్ కంపెనీ స్టీవర్షిప్ డే సందర్భంగా పురుగుల మందుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టేవ కంపెనీ మార్కెటింగ్ ఇగనేషన్ ఎగ్జిక్యూటివ్ యం.కరున్‌కుమార్ మాట్లాడుతూ పురుగు మందులను వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు రక్షణ కిట్ ధరించే విధానం, పురుగు మందులను సరి అయిన మోతాదులో వాడటం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గించడంతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చునని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తంగేళ్ల సీతారాంరెడ్డి, పోతురాజు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగెంలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ



**తుంగతుర్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు అసెంబ్లీ ఎన్నికల్లో 51092 మెజార్టీతో ఘన విజయం చెందిన సందర్భంగా సోమవారం మండలంలోని సంగెం గ్రామాల్లో సైతం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల, అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధువులు పెద్ద సంఖ్యలో బాంబులు పేల్చి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తిరుమల ప్రగాఢ రాహుల్ మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు మందుల స్వామి గుర్తించి ఏఐసిసి నాయకులు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు కష్టపడి పనిచేయడంతో నేడు 50వేలకు పైచిలుకు మెజార్టీని సాధించడం గరి ్వంచదగ్గ విషయమన్నారు. సామేలు గెలుపులో పాలుపంచుకున ్న మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు గ్రామశాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఐకమత్యంతో పనిచేసి పార్టీ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. అధికార పార్టీ అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ నియోజకవర్గంలోని గ్రామాల్లో మద్యం, డబ్బును ఏరులు పారించినప్పటికి ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల వైపు చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేకులు ఫామ్ హౌస్‌కే: పోదిళ్ల వెంకట్



**పెద్దవూర, డిసెంబర్ 4 ప్రభాతవార్త:**

వ్యతిరేక పాలన కొనసాగించినట్లయితే ఎవరైనా ఫామ్ హౌస్‌లకు వెళ్లాల్సి ందేనని టిపిఎస్ ఫౌండర్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పొదిళ్ల వెంకట్ అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కుందూరు జైవీర్‌రెడ్డి గెలిచిన సందర్భంగా పోతునూరులో శ్రీరామ దేవాలయాల్లో ఆయన ఆధ్వర్యంలో 101కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకొను సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన పనులు మాత్రమే చేసే ప్రభుత్వాలను ప్రజలు ఎన్నటికి గుండెల్లో పెట్టుకుంటారని ప్రజలకు అవసరం లేని దుష్టపాలన నిరంకుశ పాలన కొనసాగించినట్లయితే ప్రజలు పాలకులను ఫామ్ హౌస్‌కు తరుముతారని నేడు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూడా అదే గతి పట్టందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు మేలు చేస్తుందనే ప్రజలు ఆ పార్టీని ఆదరించారని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తుమ్మ దుర్గమ్మశ్రీనివాస్, మాజీ సర ్పంచ్ సులోచన నర్సిరెడ్డి, నర్సింహా, యాసలా కిరణ్, మహేందర్, నరేష్, రామరావు, కోటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జాకార్యాస్ స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**రాజాపేట ప్రభాతవార్త:**

జాల గ్రామంలోని సెయింట్ జెకారియస్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ ఎ.వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కంప్యూటర్ ల్యాబ్‌ను గ్రామ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ గంధమల్ల నర్సింలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భగత్ సింగ్, యాకూబ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గెలుపు పట్ల అన్నదానం



**భువనగిరి ప్రభాతవార్త:**

జరిగిన ఎన్నికల్లో భువనగిరి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ ఆలయాల వద్ద పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్తీక మాసం, కుంభం గెలిచిన సందర్భంగా స్థానిక కిలానగర్‌లో శివాలయం వద్ద డాకూరి ప్రకాష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 40 ఏడ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రను కుంభ అనిల్ కుమార్ రెడ్డి తిరిగ రాశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వడిచార్ల శరత్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనకు దరఖాస్తుల ఆహ్వానం

### కృషి ఐటీఐలో నిరుద్యోగ యువతకు ఉపాధి
### కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్



**భువనగిరి ప్రభాతవార్త:**

భువనగిరి పట్టణంలోని బంజారాహిల్స్ పరిధిలోని కృషి ఐటీఐలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కృషి ఐటీఐ కరస్పాండెంట్ దరిపల్లి కుమార్ మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లా, పరిసర ప్రాంత నిరుద్యోగ అభ్యర్థులు 10వ తగరతి చదువుకుని, 10వ తరగతి ఫెయిల్ అయిన వారు మాకు మా చదువుకు ఉద్యోగాలు రావు అని అనుకుంటున్న ఈ తరుణంలో నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారి ప్రోత్సాహంతో, టెక్స్ అకాడమీ హైదరాబాద్ వారి సహకారంతో కృషి ఐటీఐ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. వాత్సల్య గ్రూప్ సంస్థలు, భువనగిరి టెక్స్ అకాడమీ హైదరాబాద్ వారి యొక్క సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా డిసెంబర్ 7వ తారీకు నాడు జరుపబడును అని టెక్స్ అకాడమీ ఎల్కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ తెలిపారు. సోమవారం భువనగిరిలో ఆయన మాట్లాడారు. 10వ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు కానీ లేదా అనుత్తీర్ణులైన వారికి కానీ ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. పేర్ల నమోదుకు 8341987398 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచి బిల్లకుదురు బాలయ్య మృతి

**రాజాపేట ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు , మాజీ సర్పంచ్ రాజాపేటకు చెందిన బిల్లకుదురు బాలయ్య సోమవారం మృతిచెందారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులు, పెద్దలు, పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. బీజేపీ నాయకులు కాషాయ కండువా కప్పి



పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తొడిమె రవీందర్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, పాల సంఘం చైర్మన్ నర్సింగ్ రావు, ఓబీసీ మోర్చా కుమ్మరి లక్ష్మణ్, దిడ్డి సత్యనారాయణ, రాజాపేట మండలం జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులుశాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యు లు , పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**వలిగొండ ప్రభాతవార్త:**



గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి పొద్దుపోయిన తరువాత చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు మండలంలోని నాగారం గ్రామానికి చెందిన గొల్ల దశరత్(49) గ్రామ శివారులో కౌలుకు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి పోలం వద్దకు వెల్లి ఇంటికి వస్తుండగా బట్టి మైసమ్మ తల్లి దేవాలయా సమీపంలో నాగారం, చౌటుప్పల్ రోడ్‌లో గుర్తు తెలియని వాహనం వేనుక నుండి ఢీ కొట్టడంతో రెండు కాళ్లు, ఒక చెయ్యి విరిగి తీవ్ర రక్త స్రావం కాగా వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతి చెందాడు. దరశత బైక్‌ను ఢీ కొట్టన వాహనమే మరో వాహనాన్ని ఢీ కొట్టడంతో వలిగొండకు చెందిన బైరు లక్ష్మణ్ కుమారుడు భరత్‌కు కాళు విరిగింది. మృతుని కుమారుడు గొల్ల శివకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ముమ్మరం చేసి ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పట్టుకోంటామని ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.

## భారీ మోజారిటీతో బీర్ల ఐలయ్య గెలుపు పట్ల హర్షం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా సిపిఐ కార్యవర్గ సభ్యులు గొల్లూరు రాజయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గ మండల ప్రజలకు ధన్యవాదాలు చెబుతూ సహకరించిన సిపిఐ కాంగ్రెస్ నాయకులకు అఖిలపక్ష నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, నాయకులు, మాజీ డైరెక్టర్ నాయక్, గౌర బక్కయ్య, కేదారి గౌడ్, సత్తిరెడ్డి జయరాములు, కృష్ణయ్య, బిక్షపతి, కిరణ్, మూల సత్తయ్యలు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు లక్ష్య విద్యార్థి ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 4:*



రాష్ట్ర స్థాయి అండర్-17 స్కూల్ గేమ్స్ క్రికెట్ పోటీలకు హాలియా మున్సిపాలిటీలోని లక్ష్య హైస్కూల్‌కు చెందిన విద్యార్థి కె.అనురాగ్‌రెడ్డి ఎంపికైనట్లు పాఠశాల యజమాన్యం పేర్కొన్నారు. నవంబర్ 18వ తేదీన సూర్యాపేటలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థిని ఎంపికైనట్లు ఈనెల 5వ తేదీన జోగులాంబ గద్వాల్ జిల్లాలో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా సోమవారం ప్రతిభ కనబరిచి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు ఎన్.సతీష్, ఎన్.విజయభాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాఉలు అనుముల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులుపిల్లి రవి , ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఆలయాల్లో అభిషేకాలు

*నడిగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల ఆలయాల్లో అభిషేకాలు ఘనంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం, శ్రీరంగాపురం గ్రామాల్లోని ఆలయాల్లో పరమేశ్వరుడు, నాగేంద్రస్వామికి అభిషేకాలు నిర్వహించారు. పంచామృతాలతో చేపట్టిన అభిషేకాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీపాలు వెలిగించారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. అదే విధంగా ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

## ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపిస్తాం

*నడిగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ, మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను తప్పనిసరిగా అమలు చేసి తీరుతామని జడ్పీటీసి, సాంఘిక సంక్షేమ స్థాయీ సంఘాల చైర్‌పర్సన్ బాణాల కవిత నాగరాజు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున 100 రోజుల్లో ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలు అమలు చేయడం ఖాయమన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టినందున వారి ఆశలను వమ్ము చేయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ తెలంగాణను మరింత అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఆరు గ్యారెంటీలను గడప గడపకు అందేలా చూస్తామన్నారు. హుజూర్‌నగర్‌లో నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని, కోదాడలో నలమాద పద్మావతిరెడ్డిని గెలిపించిన ప్రజలకు, సహకరించిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



మునిసిపాలిటి పరిధిలోని 3వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించవలసిందిగా కాంట్రాక్టర్‌ను, సరైన పర్యవేక్షన చేయవలసిందిగా మునిసిపల్ సిబ్బందిని మున్సిపల్ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎలక్షన్ కోడ్ వలన ఆగిపోయిన పనులను వేగవంతం చేసి పట్టణంలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సామినేని నరేష్, మునిసిపల్ ఏఈ అంజలి, వర్క్ ఇన్‌స్పెక్టర్ తనీష్, కాంట్రాక్టర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# మల్లన్న కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు

### -బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్

*మునగాల ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో భాగంగా కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ వెంట అహర్నిశలు గత నెల రోజులుగా మునగాల మండల వ్యాప్తంగా కష్టపడి పని చేసిన వివిధ గ్రామాల్లోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తొగర రమేష్, మునగాల పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. పార్టీ అభ్యర్థి మల్లన్న విజయం కోసం అహర్నిశలు గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారంలో, సభలు సమావేశాల్లో నిరంతరం పార్టీ యంత్రాంగం విశేషంగా కృషి చేసిందని, అయినా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకోవడంతో తమ పార్టీ అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చిందని, డిసెంబర్ 3న ప్రకటించిన ఎన్నికల ఫలితాల్లో తమ పార్టీకి వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటికీ గ్రామస్థాయిలో పార్టీ నాయకత్వం, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, ఎల్లప్పుడూ మల్లన్న, స్థానిక పాఈర్ట నాయకత్వం గ్రామ గ్రామాన ప్రజల వెన్నంటే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని, నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో మండల వ్యాప్తంగా తమ పార్టీ అన్ని వేళలా సహకరిస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి, నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో తాడువాయి పిఏసిఎస్ చైర్మన్ తొగరి సీతారాములు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వీరం రెడ్డి లింగారెడ్డి, కొంపెల్లి వీరబాబు, ఏనుగుల నాగేశ్వరరావు, ఎస్‌కే.సైదా, నవీన్ రెడ్డి, గవిని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ప్రజలు ఇచ్చింది చారిత్రాత్మక తీర్పు

*అనంతగిరి ప్రభాతవార్త:*



కోదాడ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో అనంతగిరి మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలు చరిత్రాత్మకమైన తీర్పు నిచ్చారని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతిరెడ్డికి ప్రతి గ్రామంలో మెజార్టీ అందించి మండలం నుండి 4,679 ఆదికత్యను అందించిన ఓటర్లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ అరాచక పాలనకు ఓటు ఆయుధంతో మండల ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేయాలని చూశారని చెప్పారు. మండల ప్రజలు చైతన్యమంతమైన ప్రజలు వారి మాటలను పట్టించుకోలేదన్నారు. వారి నిజ స్వరూపాలు ప్రజలకు తెలిసి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను పార్టీలకు అతీతంగా అందించే విధంగా కృషి చేస్తానని చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: ఎంపిపి పుట్టల సునితకృపయ్య

*వేములపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీచేసిన బత్తుల లక్ష్మారెడ్డికి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన వేములపల్లిమండల ప్రజా ప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు, ఎంపిపి పుట్టల సునితకృపయ్య ధన్యవాదాలు తెలిపారు. సోమవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు ఎన్నికల సమయంలో విచ్చల విడిగా డబ్బు మద్యం పోసి ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా మొక్కవోని ధైర్యంతో ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డికి ఓటేసి అత్యధిక మెజార్టీ అందించిన ప్రజల ఆశలను వమ్ము చేయకుండా పనిచేస్తామని తెలిపారు.



## నిత్య దీపారాధనకు నూనె సమర్పణ

*చండూరు,4డిసెంబర్,ప్రభాతవార్త:*



చండూరులోని మార్కండేయ, వెంకటేశ్వరస్వామి ఉభయ దేవాలయంలో నిత్య దీపారాధనకు సంబందించి ఏడాదికి సరిపోను నూనెను ఏనుగువారి గూడెంకు చెందిన ఏనుగు వెంకట్‌రెడ్డి సోమవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం, గుర్రం భిక్షమయ్య, గంజి శ్రీనివాసులు, రాపోలు ప్రభాకర్,రాపోలు జగదీశ్వర్, ఏలె శ్రీనివాసులు, రాపోలు సత్తయ్య, పూజారులు గుర్రం సత్యనారాయణ, చెరుపల్లి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్అర్ విజయం పట్ల హర్షం: మామిడి సత్యనారాయణయాదవ్

*మిర్యాలగూడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త*



మిర్యాలగూడ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) విజయం పట్ల ప్రముఖ వాస్త నిపుణులు మామిడి సత్యనారాయణయాదవ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానికంగా అయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు సామాజిక కార్యక్రమాలు చేసి పలువురి మన్ననలు పొందిన బిఎల్అర్ ప్రజల మనిషి అని, అయన నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. శాసనసభ్యులు గానే కాకుండా సామాజికవేత్తగా తమ సమాజ సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు.

## మండలంలో 4017 ఓట్ల మెజార్టీ

*నడిగూడెం, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన నలమాద పద్మావతిరెడ్డికి నడిగూడెం మండలంలో 4017 ఓట్ల మెజార్టీ లభించింది. మండలంలో 29 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. పద్మావతిరెడ్డికి 11796 ఓట్లు పోలయ్యాయి. బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌కు 7779 ఓట్లు పోలయ్యాయి. 4017 ఓట్ల మెజార్టీ కాంగ్రెస్‌కు లభించింది. వివిధ గ్రామాల్లో కాంగ్రెస్‌కే మెజార్టీ రావడంతో సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

# సమస్యల తోరణం..!

**- నూతన ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతోంది! - ఆ ఎమ్మెల్యే మరిచాడు.. ఈ ఎమ్మెల్యే తీర్చుతాడా!?**



**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల సెగ్మెంట్ బరిలో వచ్చిన నూతన ఎమ్మెల్యే నర్సంపేట నియోజకవర్గంలో మూడు సార్లు విజయం సాధించాడు. నాలుగో దశలో పరకాల ఎమ్మెల్యేగా గెలుపు సాధించిన ఆయకు గత ఎమ్మెల్యే మిగిల్చిన సమస్యల స్వాగతం పలుకుతున్నాయి. ఇక్కడ ప్రధానంగా లోతట్టు ప్రాంతాల వాసుల సమస్య, అలాగే పరకాల బస్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్, బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో సైడు కాల్వలు లేకపోవడం కొన్ని కాలనీలలో రోడ్ల సౌకర్యం లేకపోవడం గమనార్హం. పదేళ్ల కాలం నుంచి మొరపెట్టుకున్న లోతట్టు ప్రాంతవాసుల గోడు వినడాయే ఎమ్మెల్యే! పరకాల పురపాలక సంఘం పరిధిలో సైడు కాల్వలు అద్వానం ఏందీ చెత్త ఆ ఇంటి ముందే. ఇది బిఆర్ఎస్ ఏకగ్రీవ అభ్యర్థుల తీరు. ఏనాడు వార్డు సమస్యలను తెలుసుకోవడానికి కౌన్సిలర్లు రారు. అధికారం మనదే అనే అహంకారం ప్రతి కౌన్సిలర్ వార్డుకు రూ.20లక్షలఉ వచ్చిన ఖర్చు చేసిన దాఖలాలు లేవు.

### సుందరీకరణ ఏదీ?


పరకాల పట్టణానికి సుందీరకరణ పేరుతో పదేళ్లగా ఊరిస్తూ వస్తున్నారు. పరకాల సుందరీకరణలో భాగంగా పరకాల పురపాలక సంఘం పరిధిలోని అంబేద్కర్ సెంటర్ వెళ్లంపల్లి రహదారిలో మొగుళ్లపల్లి క్రాస్ రోడ్డు వద్ద జంక్షన్‌లతో పాటు పరకాల బస్టేషన్ సెంటర్ వద్ద జెంక్షన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే ఆ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఉన్నందున పరకాల సౌందర్యాన్ని మరిచిపోయాడనే ఆరోపణలు ఎమ్మెల్యేపై ఉన్నాయి.

### వెల్లంపల్లి రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్ ఏదీ?

పదేళ్ల కాలంలో వెల్లంపల్లి రహదారిలో షాపింగ్ కాంప్లెక్స్ పూర్తి కాదా? సెకండ్ ఎమ్మెల్యేగా వ్యవహరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పటికి చేయకుండా అడ్డుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆనాటి సంబంధిత అర్హులకు అందించాలని కోరుతున్నారు. అలాగే పరకాల పట్టణంలో రోడ్డు వెడల్పు చేసిన పాత్‌వేలు లేవు. పరకాల నుంచి వెల్లంపల్లి, హైదరాబాద్ రహదారిలో పాత్‌వేలు ఏర్పాటు చేయకపోవడం పట్ల ఎమ్మెల్యేపై జనం ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు.

# చారిత్రాత్మకం.. కాంగ్రెస్ విజయం

**- బిఆర్ఎస్ దిమ్మతిరిగేలా చేసిన ఫలితాలు - విజయంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్తేజం - చరిత్ర సృష్టించిన రేవూరి**



**పరకాల- ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీలో ఫుల్ జోష్ నింపగా బిఆర్ఎస్ క్యాడర్ పూర్తిగా నీర్వీర్యమై పోయేలా చేశాయి. గత పదేళ్లుగా గులాభి పార్టీకి కంచుకోటగా ఉన్న పరకాల నియోజకవర్గంలో తాజాగా వచ్చిన ఫలితాల్లో ఆ పార్టీ శ్రేణులు కోమాలోకి వెళ్లిపోయారు. ఏకదాటిగా పదేళ్ల పాటు ఇక్కడ అధికారంలో ఉండి తమకు ఎదురు లేదన్నట్టుగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉండేవారు ఇప్పటి వరకు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న చల్లా ధర్మారెడ్డి అయితే తాము తప్పా ఈ నియోజకవర్గంలో ఏ పార్టీకి ఓటు అడిగే హక్కే లేదన్నట్లుగా మాట్లాడేవారు. ఇదేబాణిలో బిఆర్ఎస్ శ్రేణులంతా ఉండేవారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి 9వేల పై చిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం విషేషం. నిన్నా మొన్నటి వరకు తమకు ఎదురు లేదంటూ ఉన్న బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు తమ గ్రామాలకు ఇళ్లకే పరిమితమై పోయారు. కనీసం ఓటమిపై సమీక్షా కూడా నిర్వహించుకోలేని సంకట స్థితిలోకి పార్టీ శ్రేణులు వెళ్లిపోవడంతో పార్టీలో తీవ్ర స్థబ్ధత నెలకొంది. కాంగ్రెస్ పార్టీ ఊహించని విజయకేతనం ఎగురవేశారు.

# ప్రజాతీర్పును గౌరవిస్తున్నాం...



**- రెండుసార్లు అవకాశమిచ్చిన పరకాల ప్రజలకు కృతజ్ఞతలు**

**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**పరకాల, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

ఎన్నికల్లో ఓటుతో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల తరుణంలో నా వెంట ఉండి నా విజయాన్ని ఆకాంక్షిస్తూ కృషి చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్త అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవకు పదవులతో పనిలేదని, పార్టీ ఆశయాలకు అనుగుణంగా ఎల్లవేళలా ప్రజా సేవలో కొనసాగుతానని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో పరకాల శాసన సభ్యునిగా తనను ప్రజలు ఎంతో ఆధరించారని గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం కేసిఆర్ నాయకత్వంలో మంత్రుల సహకారంతో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలపారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని కార్యకర్తలు ఎవరు నిరాశ చెందవద్దని అధైర్యపడవద్దని కోరారు. రానున్న రోజుల్లో పరకాల అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, సీనియర్ నాయకులు సోదా రామకృష్ణ, పావుశెట్టి వెంకటేశ్వర్లు, చందుపట్ల రమణారెడ్డి, దగ్గు విజేందర్‌రావు, చందుపట్ల రాజేందర్‌రెడ్డి ఆయా మండలాల ప్రజాప్రతి నిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో జెడ్పీ సిఈఓ విజయలక్ష్మీ పూజలు

**-కార్తీక సోమవారం సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులు**

**-దీప దానాలు చేసిన మహిళలు**

*గణపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్లలో సోమవారం జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ, గణపురం ఎంపిడిఓ డాక్టర్ లెక్కల అరుంధతితో కలిసి దీపాలను వెలిగించారు. ఈసందర్భంగా అర్చకులు నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా కార్తీకమాసం సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. అనంతరం మహిళలు దీప దానాలు చేయడంతో పాటు నందీశ్వరుడు, తులసి, మేడి, రావి, ఉసిరి, మారేడు, నాగదేవుని పట్టు వద్ద దీపాలను వెలిగించారు. కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేసింది.

# మొదటినెల పెన్షన్‌తో చిన్నారులకు పెన్నులు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త*



తమ మొదటి నెల పెన్షన్‌తో చిన్నారులకు పెన్నులను కొనిచ్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు కొందరు మహిళలు. మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మహిళలు గుజ్జుల పార్వతమ్మ, మాదగోని మారెమ్మ, కల్లూరి అగ్యమ్మ అనే మహిళలకు ఇటీవలి వృద్దాప్య పింఛను మంజూరు కాగా సోమవారం వారు మొదటి నెల పిన్షన్‌ను అందుకున్నారు. దీనికి సంతోషించి యల్లారెడ్డిగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నటువంటి నిరుపేద విద్యార్థులకు 70 మందికి ఒక్కొక్కరికి రూ.100 విలువ చేసే పెన్నుల డబ్బాలు మొత్తం రూ.7000 విలువ గల పెన్నులను అందించి వారు బాగా చదువుకోవాలని దీవించారు. తమ జీవితాలకు ఆసరాగా ఉండే పెన్షన్‌ను మొదటి సారి అందుకోగానే వాటిని మంజూరు చేయించడానికి కృషి చేసిన వాడపల్లి నవీన్‌కు ఎదైనా కానుక ఇస్తామంటే ఒప్పుకోక పోగా ఆ డబ్బులను నిరుపేద విద్యార్థుల విద్యకు ఉపయోగపడే వస్తువులను కొని తమ చేతుల మీదుగా ఇప్పించడం పట్ల మహిళలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త*



కార్తీక మాసం సోమవారం సందర్భంగా తెలంగాణ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములను భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో ఆచరించి స్వామి అమ్మవార్లను పూజించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో హరుని క్షేత్రంలో శ్రీ హరి పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వ్రతములను ఆచరించి స్వామి వారికి ప్రత్యేక పూజార్చనలు, అభిషేకములు నిర్వహించారు. కార్తీక దపారాధనలతో స్వామి వారిని పూజించారు.

# నిజమైన కార్యకర్తలను పార్టీ ఎన్నడూ విస్మరించదు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త*



పార్టీ కోసం, పార్టీ గెలుపుకోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ విస్మరించదని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. ఇటీవలి నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం గెలుపుకోసం నిరంతరం శ్రమించి విస్తృత ప్రచారం నిర్వహించి మొత్తం పోలైన ఓట్టలో చైడంపల్లి గ్రామంలో దాదాపు 70 శాతం ఓట్టు కాంగ్రెస్ పార్టీకి వచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించిన దామర ఉదయ్ కుమార్‌ను సోమవారం ఆయనను గ్రామస్థుల సమక్షంలో శాలువాలతో గనంగా సన్మానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీనుండి గెలుపొందిన వేముల వీరేశం గెలురపుకు ఓట్టు వేసి తమ మద్దతును ప్రకటించిన గ్రామస్థులకు అందుకు సహకరించిన కార్యకర్తలకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శతకోటి రామనామార్చన

రాజాపేట ప్రభాతవార్త:

కార్తీక మాసం సోమవారం రాత్రి భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన్న కార్యక్రమం సందర్భంగా శ్రీరామ కృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు రాధమ్మ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్, నాల్ల శేఖర్, బెజుగం శేఖర్, కూనూరు భిక్షపతి, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, పెంట వెంకటేష్, ఎక్కలదేవి సోమరాజు, బిర్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రసాద దాత మంచాల భద్రయ్య కవిత దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలో పాల్గొన్నారు.

# కరాటేతో జ్ఞానం, శీరం, ఆత్మరక్షణ దోహదపడుతుంది

-ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్

వలిగొండ ప్రభాతవార్త:



కరాటే శిక్షణతో జ్ఞానం, శరీరం తోపాటు ఆత్మరక్షణకు ఎంతగానో దోహద పడుతుందని ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ అన్నారు. మోత్కూర్‌లోని సాయి చైతన్య హై స్కూల్లఓ నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ పోటీలలో వలిగొండ విద్యార్థులు ఎండి.జునేద్, మెర్సి, అజిత్ కుమార్, నితీష్, దన్‌రాజ్, విగ్నేష్, అత్తర్, వర్షిత్‌లు ప్రతిభ చాటడంతో సోమవారం ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జూడో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ భోనగిరి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ రెడ్డి గెలుపు భువనగిరి అభివృద్ధికి మలుపు

-ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్

భువనగిరి ప్రభాతవార్త:

38 సంవత్సరాల తర్వాత భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం చారిత్రాత్మకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ.. తొమ్మిదిన్నర సంవత్సరాల నియంత కేసీఆర్ పాలనను తిరస్కరిస్తూ కేసీఆర్ కుటుంబ దోపిడీని ఇక భరించలేమని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని విద్యార్థి, యువకులు కేసీఆర్ పాలనలో విసుగిపోయి గొప్ప నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తానని గద్దెనెక్కి ఇంటికో ఉద్యోగం ఇస్తానని మోసం చేసి ఉద్యోగాల కల్పన చేయకుండా పేపర్ లీకేజీల డ్రామా ఆడి ఎంతో మంది విద్యార్థి నిరుద్యోగుల ఉసురుపోసుకున్న కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడడం శుభపరిణామమని పేర్కొన్నారు. ముఖ్యంగా భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం హర్షనీయమని, భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని



రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి అనిల్ కుమార్ రెడ్డి కృషి చేస్తారని, భావాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుర్పంగ చందు, కార్యదర్శి ఎండి.మసూద్, భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బొల్లెపల్లి వినయ్, భువనగిరి మండల అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఎండి.షరీఫ్, నాయకులు దుర్గాప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుని ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త




ఇటీవలి వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కొన్ని చోట్ల రాజకీయ కక్షలకు పాల్పడుతున్నారేమోనని అనుమానం వ్యక్తమవుతుంది. ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల నేపథ్యంలో నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యునిగా ఎన్నికైన వేముల వీరేశం వర్గానికి చెందిన సీనియర్ యువ నాయకులు మట్టిపల్లి శ్రీనివాస్ ఇంటిపై కొందరు గుర్తు తెలియని వ్యక్తు మద్యం సీసాలతో దాడికి పాల్పడ్డారు. విషయాన్ని గమనించిన శ్రీనివాస్ వెంటనే పోలీసులకు సమాచారం అందించగా వారు సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసు అధికారులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని, కారకులను వెంటనే పట్టుకుని శిక్షిస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీని గెలిపించిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు

-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.ప్రమోద్ కుమార్

భువనగిరి ప్రభాతవార్త:



నియంత పాలన నుండి తెలంగాణ ప్రజలను విముక్తులను చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.ప్రమోద్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు రుణపడి ఉందని, ప్రజలకు ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేస్తూ మాట నిలబెట్టుకుంటుందని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి బహుమతిగా అందజేశామని అన్నారు. ప్రభుత్వంలో ఈ లెక్క మంత్రి పదవి చేపట్టనున్న దామోదర్ రాజనర్సింహను గాంధీభవన్‌లో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట భువనగిరి మాజీ మునిసిపల్ చైర్మన్ బర్రె జహంగర్, కౌన్సిలర్ పడిగల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత ద్వైమాస పత్రిక ఆవిష్కరణ

నార్కట్‌పల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం తెలుగు విభాగం అనంతుడు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అనంతుడు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొత్కూరి శ్రీనివాస్ సంపాదకత్వంలో వెలువడిన సమకాలీన సామాజిక సాహిత్య దర్శనం విస్తృత సాహిత్య సామాజిక సాంస్కృతిక ద్వైమాస పత్రికను మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అరుణ ప్రియ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంపాదకులు మాట్లాడుతూ తమ తండ్రి మొత్కూరి అనంతాచార్యుల ఆశయం మేరకు ఈ పత్రికను కొనసాగిస్తున్నాని అన్నారు. తెలుగు సాహిత్యం సామాజిక సాంస్కృతిక అంశాలను విస్తృతంగా చర్చించే వేదిక అన్నారు. ఎంజియు లో ఉన్న తెలుగు మరియు ఆంగ్ల సామాజిక శాస్త్రాల విభాగాల విద్యార్థులు అధ్యాపకులు, ఔత్సాహిక పరిశోధకులు, కవులు సామాజిక స్పృహ కలిగిన వ్యాసాలను కవితలను కథలను పంపవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది భీమార్జున్ రెడ్డి, డా॥చింత శ్యాంసుందర్, గంగాధర్, నరసింహ, డా॥మేతరి ఆనంద్, డా॥మద్దిరాల సత్యనారాయణ రెడ్డి, అనిత తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# కార్తీక మాసం సందర్భంగా అన్నప్రసాద వినియోగం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



హరిహరులకు ప్రీతికరమైన పవిత్ర కార్తీక మాసోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి రోజు ప్రాత: ప్రదోష కాలంలో నిర్వహిస్తున్న కార్తీక మాసోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని కార్తీక దీపారాధనలతో స్తుతిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఆలయంలో దాతల సహకారంతో అన్నప్రసాద వినియోగం నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో నిర్వహించే పూజలతో భక్తులకు కోరిన కోరికలు తీరుతాయని అటువంటి ఉత్తమమైన ఆరాధనకు అనువైన కార్తీక మాసంలో చేసే దీపారాధన, దానం అన్ని శుభ ఫలితాలను ఇస్తాయని ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, మాధవి, రాజేశ్వరి, పద్మ, నర్సమ్మ, రమాదేవి, ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్, వసునూరి దయాకర్, అరుణ ,గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో కాంగ్రెస్‌పార్టీ విజయోత్సవ ర్యాలీ



నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అత ్యధిక మెజారీ ్టతో గెలుపొందడం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో నేరేడుచర్లలో సోమవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవాన్ని అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. పట్టణం, మండలం నుండి తరలివచ్చిన కాంగ్రెస్‌పార్టీ, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలతో బాణసంచా పేల్చి పార్టీ ల జెండాలుచేతబూని స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నుండి అన్ని ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో నేరేడుచర్ల మండల, పట్టణ అధ ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, నూకల సుగుణమ్మ, రణపంగ నాగయ్య, సిపిఐ జిల్లా కమిటి సభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు, సిపిఐ నాయకులు రావుల సత్యం, లక్ష్మి, తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకట య్య, కాంగ్రెస్ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, పాండునాయక్, కొణతం సీతారాంరెడ్డి, అనంతరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, గజ్జల కోటేశ్వరరావు, రామకృష్ణ, గుంటూరు శ్రీను, బాదె నాగరాజు, తాళ్ల సురేష్‌రెడ్డి, రాచకొండ పద్మ, సైదా, మోదాల సైదులు, మచ్చ శ్రీను, శ్రీనివాసరెడ్డి, మల్యాద్రి శ్రీరాములు తదితరులుపాల్గొన్నారు.

# ఉత్తమ్ విజయంతో సంబరాలు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా హుజూర్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెలే ్యగా నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలవడంతో హుజూర్‌నగర్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా, పట్టణ గౌడసంఘం అధ ్యక్షులు వల్లపుదాసు కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ్‌కుమార్‌రెడి ్డ గెలుపు కొరకు సహకరించిన వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అధికారపార్టీ నాయకులు కాంగ్రెస్ కార్య కర్తలపై, నాయకులపై కేసులుపెట్టి ఇబ్బందులకు గురి చేసినా భయపడకుండా ఉత్తమ్ విజయంలో భాగస్వాములై గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ,



వెంకటేశ్వర్లు, యూసుఫ్, రఫీ, సత్తార్, మీరా తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహాపడిపూజ




ఆలేరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త: ఆలేరు పట్టణంలో శివస్వాముల మహాపడిపూజ అంగరంగ వైభవంగా, శివస్వామి, యేలుగల కుమారస్వామి నివాసంలో నిర్వహించారు. 12 మెట్లు ఏర్పాటు చేసి, తమలపాకులపై మెట్లకి ఇరువైపులా జ్యోతులను వెలిగించారు. స్వామివారిని వివిధ రకాల పూలతో అందంగా ముస్తాయి చేశారు. పంచామృతాలతో భక్తుల సమక్షంలో మహాశివునికి అభిషేకం నిర్వహించారు. స్వామి పాండు మంత్రోచ్చారణ నిర్వహించారు. శివస్వాములు బాల్వష్టకం, మహాశివపూజ, కాలబైరవాష్టకం భక్తులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు చింతపండు, వెంకటేష్, బొడ్డు రమేస్, కొప్పు ఉమేస్, అయ్యప్ప స్వామి, పత్తి సతీష్, భక్తులు అంబికాదాసు, యేలుగుల ఆంజనేయులు, ఎలుగల మధుసుదన్, సంతోష్, మంజుల ఎలుగల స్వర్ణలత, రజని, లలిత పాల్గొన్నారు.

# బీర్ల అయిలయ్యకు ఓటేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

ఆలేరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త: ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్య గెలుపును కోరుతూ ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం ధన్యవాదాలు తెలిపారు. సోమవారం రోజున పట్టణ కేంద్రంలో స్తానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 ఆలేరు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అబ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పై 49 వేల 600 ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్య బారీ మెజార్టితో గెలిపించిన ప్రతి కార్యకర్తలకు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు, మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్యే సామేలును మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



నాగారం 04 ప్రభాతవార్త: తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, దారం రమేష్, రావుల లింగన్న, సల్ల రమేష్ తదితరులు ఉన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే క్రాఫ్ లోన్లు ఇవ్వాలి

శాలిగౌరారం 04 ప్రభాతవార్త

శాలిగౌరారం మండలంలో బ్యాంక్ అధికారులు రైతులకు క్రాఫ్ లోన్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు యంపల్ల పురుషోత్తంరెడ్డి అన్నారు. ఆయన శాలిగౌరారంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ శాలిగౌరారంలోని ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు సరైన సర్వీస్ అందించకుండా బ్యాంకుట చుట్టూ తిప్పుకుంటూ రైతులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సామాన్య ప్రజలను, రైతులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు సత్వరమే క్రాఫ్ట్ లోన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.




# వైభవంగా మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు

మేళ్ళచెరువు డిసెంబర్ 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం కార్తీకమాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా మహన్యా సపూర్వక రుద్రాభిషేకములు, దీపారాధనలు, రుద్రహోమములు, రుద్రాభిషేకములు, బిల్వ అర్చనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు వైభవంగా జరిగాయి. స్థానికంగా ఉన్న కార్తీకమాసోత్సవాలు, దీపారాధనలు, విశేష కార్తీకదామోదరఅభిషేకములు, అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధా కృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకర్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా రోశయ్య వర్ధంతి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి



రోశయ్య వర్ధంతిని సోమవారం నేరేడుచర్లలో వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో ఘంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్ర

మంలో వాసవి, వనితాక్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతాకోటేశ్వరరావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, మాజీ అధ్యక్షు లు కందిబండ శ్రీనివాసరావు, ఊటుకూరి నటరాజ్, మాజీ కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, మాజీ కోశాధికారి ఉప్పల పుల్లయ్య, సభ్యులు తడకమళ్ల పరమేశం, పోతుగంటి సత్యనారాయణ, వెంకటేశ ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో కాంగ్రెస్ పార్టీ అధిపత్యం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో నేరేడుచర్ల పట్టణం, మండలంలో కాంగ్రెస్‌పార్టీ బిఆర్ఎస్‌పార్టీపై 6,072 ఓట్ల అధిక్యం సాధించి అధిపత్యం నిలుపుకుంది. మండలంలో ని 17 గ్రామపంచాయితీలలో 28 బూత్‌లలో, పట్టణంలోని 15 బూత్‌లలో, బక ్కయ్యగూడెం మినహా అన్ని బూత్‌ల్లో కాంగ్రెస్‌పార్టీ మెజార్టీ సాధించింది. నేరేడుచర్ల పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ 5891 ఓట్లు, బిఆర్ఎస్‌పార్టీ 2744 ఓట్లు సాధించగా కాంగ్రెస్‌పార్టీ 3147ఓట్ల మెజార్టీ, మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ 9516 ఓట్లు బిఆర్ఎస్‌పార్టీ 6591 ఓట్లతో కాంగ్రెస్‌పార్టీ 2925 ఓట్ల మెజార్టీ లభించింది. గతంలో జరిగిన హుజూర్‌నగర్ అసెంబ్లీ ఉపఎన్ని కల్లో మినహా అన్ని ఎన్నికల్లో నేరేడుచర్ల మండలంలో కాంగ్రెస్‌పార్టీ అధిక్యం సాధించగా తిరిగి ఈ ఎన్నికల్లో కూడా మెజార్టీ సాధించి ఆధిపత్యం నిలు పుకుంది.

# శివాలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని శ్రీఅన్నపూర్ణ విశేశ్వరాలయంలో కార్తీకమాసం సందర్భంగా సోమవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ఆధ్వర ్యంలో ప్రత్యేక అభిషేకాలు, సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. మహిళలు వేకువజాముననే పుణ్యస్నానాలు చేసి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన అనంతరం వ్రతాల్లో దంపతులతో పాల్గొన్నారు. భక్తులు పాల్గొనడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు.

